సీతారామాంజనేయ పిక్చర్స్
సంగీతలక్ష్మి
కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం
గిడుతూరి సూర్యం
నిర్మాతలు
పి. నరశింగరావు
అమరా రామసుబ్బారావు
రాయల్ ఫిలిమ్స్

నటీనటులు :

యన్. టి. రామారావు : వేణు
యస్. వి. రంగారావు : కొండలరావు
నాగభూషణం : ఆనంద్
రమణారెడ్డి : గోవిందయ్య
రాజబాబు : చిక్కేశ్వరరావు
జమున : రాధ
యల్. విజయలక్ష్మి : నళిని
సూర్యకాంతం : కాంతం
నిర్మల : జయమ్మ

సాంకేతిక నిపుణులు :

కథ, స్క్రీన్‌ప్లే & దర్శకత్వం : గిడుతూరి సూర్యం
మాటలు : ఆచార్య ఆత్రేయ
పాటలు : ఆచార్య ఆత్రేయ,
: సి. నారాయణరెడ్డి,
: దాశరధి, శ్రీ శ్రీ,
: ఏల్చూరి సుబ్రహ్మణ్యం
సంగీతం : యస్. రాజేశ్వరరావు
డ్యాన్సులు : కె. యస్. రెడ్డి
కెమెరా : అన్నయ్య
ఎడిటింగ్ : ఎం. ఎస్. ఎన్. మూర్తి
ఆర్టు : రాజేంద్రకుమార్
స్టుడియోలు : వాహిని, సారధి, శ్రీ వెంకటేశ్వర సినీటోన్

నిర్మాతలు :

పి. నరసింగరావు, అమరా రామసుబ్బారావు.

"సంగీత లక్ష్మి"

కథా సంగ్రహము

కర్నల్ శ్రీ కొండలరావుగారు మిలిటరీనుండి రిటైర్డు అయి, విజయవాడలో కాపురముంటున్నారు. వారు శ్రీమంతులు. వారికి రాధ ఒక్కతే సంతానము. రాధ సంగీతంలో మంచి ప్రావీణ్యత సంపాదించింది.

విజయవాడలోనే మధ్యకుటుంబీకుడైన వేణు అనే సంగీత విద్వాంసుడు వున్నాడు. ఒకసారి మద్రాసులో జరిగిన సంగీతపోటీలలో వేణు, రాధ పాల్గొంటారు. వేణుకు మొదటిబహుమానం వస్తుంది. అదిచూసి రాధ, వేణు దగ్గర యింకా తను సంగీతం నేర్చుకోవాలనే నిర్ధారణకు వస్తుంది. తండ్రితో చెప్పి వప్పించి వేణుదగ్గర సంగీతం నేర్చుకొనుటకు శిష్యురాలుగా చేరుతుంది.

మద్రాసు సంగీత పోటీలలో వేణు, రాధలతో పరిచయం చేసుకున్న గోవిందయ్య, కాంతం, వారి నాటక కంపెనీలో ప్రదర్శించబోయే గయోపాఖ్యానంలో కృష్ణార్జునుల వేషధారులు గైర్ హాజరైనందువల్ల, వేణు, రాధలను ఎలాగో వొప్పించి, వాళ్ళచేత కృష్ణార్జునుల వేషాలు వేయిస్తారు.

అప్పటినుంచి వేణు, రాధల మధ్య ప్రేమ పెరిగి చివరకు పెళ్ళి చేసుకుందామనుకునే వరకు వస్తుంది. కొండలరావు, తన మేనల్లుడైన ఆనంద్‌కు తనకూతురు రాధనిచ్చి పెళ్ళి చేయాలనుకొంటుంటాడు. కాని, ఆనంద్ ఇదివరకే నళిని అనే నర్తకిని ప్రేమించి పెళ్ళిచేసుకుంటానని మాట యిస్తాడు.

ఈ సంగతి మామకు తెలియకుండా వేణు రాధల వివాహం జరగటానికి మార్గం చూపుతాడు, రాధకు, ఆనంద్. తల్లి దండ్రులకు తెలియకుండా, నాటక కంపెనీ యజమానులగు కాంతం, గోవిందం, ఆనంద్‌ల సహకారంతో వేణు రాధల వివాహం చేయిస్తారు.

ఈ విషయం కొండలరావుకు తెలిసి మండిపడి కూతురును తన యింటిగడప తొక్కద్దని శాసిస్తాడు. తండ్రికంటే ఎక్కువ పట్టుదలగల రాధ పుట్టినింటికి వెళ్ళదు — ఎప్పటికి పుట్టింటి సొమ్ము ముట్టనని ప్రమాణం చేస్తుంది.

4

శ్రీ దంతులూరి చంటెమ్మ గారు

శ్రీ

బీదవాడగు వేణు సంగీత కచేరీలు చేసినా డబ్బు రానందువల్ల కష్టాలకు లోనవుతాడు రాధను ఎప్పుడూ కాపాడాలని అనుకున్న ఆనంద్, వేణును నర్తకి దగ్గర పాటపాడుటకు ఏర్పాటు చేస్తాడు. రాధకు మాత్రం, ఒక నర్తకిదగ్గర తనభర్త గాయకుడుగా వుండటం ఏమాత్రం యిష్టము డదు. అప్పటినుంచి వేణు రాధలకు మనస్పర్థలు పెరుగుతుంటాయి.

కొన్ని రోజులకు వేణు రాధలకు ఒక ఆడపిల్ల కలుగుంది. ఆ పాపకు "లక్ష్మి" అని పేరు పెడ్తారు రానురాను వాళ్ళ కష్టాలు యింకా ఎక్కువవుతాయి చివరకు నర్తకితోపాటు విదేశాలలో పర్యటించుటకు వేణు వప్పుకుని ఆమెతో బయలుదేరి వెళతాడు.

భర్త అలా వెళ్ళడంతో రాధకు ఎక్కడలేని ఆవేదనవచ్చి, భర్త యిక వస్తాడో రాడో నర్తకితోనే ఉండిపోతాడేమో అనే అనుమానం వస్తుంది. దానితో ఆమె, తనుకూడా తనకాళ్ళమీద నిలబడి బ్రతకాలనే దీక్షతో బయలుదేరుతుంది. తల్లి దండ్రీ బలవంతం చేసినా ఆగదు. చివరకు తనబిడ్డను వాళ్ళకు వప్పజెప్పి, తను యిదివరకు విద్యనేర్చుకున్న గురువుగారి దగ్గరకు హైదరాబాదు వెళ్తుంది.

నర్తకితోపాటు విదేశాలకు వెళ్ళిన వేణు, నర్తకితో తగాదా వచ్చి డ్యాన్సుప్రోగ్రాములు వదులుకొని ఓడలో బయలుదేరి వస్తూండగా ఓడ సముద్రంలో మునిగిపోతుంది. వేణు ఎలాగో తప్పించుకుని వడ్డుకు చేరుతాడుకాని కాలు కుంటిదవుతుంది.

యిక్కడ తల్లిమీద బెంగతో లక్ష్మి ఎవరికీ చెప్పకుండా ఒక అర్ధరాత్రి వెళ్ళిపోతుంది.

రాధ హైదరాబాదులో గొప్పగొప్ప కచేరీలుచేసి గొప్ప విద్వాంసురాలుగా పేరుపొంది భాగ్యవంతురాలవుతుంది. తనబిడ్డ తప్పిపోయిన సంగతి తండ్రిద్వారా తెలుసుకుంటుంది. భర్తలేదు - బిడ్డాలేదు అనే మనోవ్యాధికి గురై మానసికంగా విపరీతమైన ఆవేదనకు, ఆవేశానికి లోనవుతుంది.

లక్ష్మి ఏమైంది ? సంగీత లక్ష్మి ఎవరు ? వేణు రాధను కలుసుకుంటారా ? సంగీత లక్ష్మిని తప్పక చూడండి ?

❀ పాటలు ❀

పాట నెం. 1

రచన : ఆత్రేయ   పాడినవారు : ఘంటసాల, సుశీల

జగమంతటా నాదమయం
హృదయాలనేలే రాగమయం
నవ రాగ రాగిణీ యోగమయం
నాలో నీలో వేదన ఒకటే
వేదనలోని సాధన ఒకటే
సాధనలో సంగీతం ఒకటే
సంగీతానికి స్వర్గం ఒకటే !!

పాట నెం. 2

రచన : ఆత్రేయ   పాడినవారు : ఘంటసాల, సుశీల

పల్లవి : పాటకు పల్లవి ప్రాణం నా - దీవన జీవం గానం
అనుపల్లవి: సరిగమ పదనీ సప్తస్వరాలు నా - సిరులూ
చెలులూ దివ్యవరాలు ॥పా॥

చరణం : 1. జవ్వని మువ్వల ఘల ఘలలు
జలపాతాల జల జలలు
గువ్వల జంటల కువకువలూ
సంగీతానికి శ్రుతులూ లయలూ ॥పా॥

2. ఒనుకులు చిరుతల తాళాలూ
పొంగు తరంగ మృదంగాలూ
వలపులు మీటే హృదయవీణలూ
నాదోపాసన సాధనలు ॥పా॥

3. నేలా నింగి లాలనలో
మావీ మాలతి మేళనలో
నీవే నేనను భావనలో
అనురాగాలే మన భోగాలు
మన రాగాలే మన రాజ్యాలు ॥పా॥

పాట నెం. 8

రచన : శ్రీ శ్రీ   పాడినవారు : ఘంటసాల, సుశీల

కృష్ణుడు : ఔరౌర! అయిదుగు రన్నదమ్ములు మీరలొక
కాంత వలపు పంచుకొనలేదే?

అర్జునుడు : పదియారువేల గోప వధూజనాల
సాంగత్యమ్ము కంటెను నయముకాదె?

కృష్ణుడు : గురుదక్షిణార్ధ మంగష్ఠ ఖండన పేర
ఏకలవ్యుని మోసగించదగునె?

అర్జునుడు : ఆప్యాయముగ పిల్వనంపిన మామనే
సంహరించుట నీతి శాస్త్రమగునె?

కృష్ణుడు : నాగకాంత ఉలూచి భోగ సంపద చూచి
వ్రతదీక్షకే నీళ్లు వదలవలెనె?

అర్జునుడు : అక్రమంబనక త్రివక్రమౌ కుబ్జతో
కేళీ కలాపాల తేలవలెనె?

కృష్ణుడు : ఉచ్చమో నీచమో ఉంఛవృత్తి వహించి
ఎగ్గులెన్నక బిచ్చమెత్తదగునె?

అర్జునుడు : నీవు చూపిన దారినే నడచిన మాకు
భిక్షాటనము క్రొత్త విద్యచుగునె?

కృష్ణుడు : వాలకము లేల పార్థా! నా పలుకు వినుము,
గయుని విడనాడి చనుము, సుఖమ్ము గనుము.

అర్జునుడు : నాటకములేల కృష్ణ! నా మాట వినుము,
గయుని రక్షించుటే నా అఖండ దీక్ష!

కృష్ణుడు : అర్జునా! సిగ్గుమాలిన దుర్జనా!
మదీయ చక్రాయుధమ్మె వధింతు నిన్ను -

అర్జునుడు : మాధవా! వెఱ్ఱిబాగుల యాదవా!
మదీయ పాశుపతాస్త్రమే త్రెంచు నిన్ను.

పాట నెం. 4

రచన : వీల్నూరి సుబ్రహ్మణ్యం   పాడినవారు : సుశీల, ఘంటసాల

కలో - నిజమో కమ్మని యీ క్షణము
వలో - వలపో విచ్చెను పూవై బ్రతుకు - విచ్చెను
పూవై బ్రతుకు
నీ మునిముసి నవ్వుల తెరవెనుకే - తళతళలూ
తొంగిచూసె మల్లెలూ, మొల్లలూ, సంపెంగలూ
నీ తొడపై చల్లగా శిరసుంచగా - యేగి యేగి యెండలే
చెదరెను సంజలుగా
మబ్బుతెరల మంచువాన జల్లులనే మరపిస్తూ
చెమ్మగిలిన నీ కన్నుల అందాలే మురిపిస్తూ
ఆనందపు అందలమెక్కి మన —
మనసులు రెండూ ఒకటై పాడినదే తియ్యనిపాట
మన కలలే పండెను పంట ... ...

పాట నెం. 5

రచన : సి. నారాయణరెడ్డి   పాడినవారు : ఘంటసాల

కదలించే వేదనలోనే - ఉదయించును నాదాలు
ఉదయించిన నాదములోనే - కదలాడును వేదాలు
కలతపడిన మేఘము తానే - చిలకరించు పన్నీరు
పెల్లగిలిన నేలలోనే - పల్లవించు బంగరుపైరు
కన్నె యెంకి కన్నులలోన - కానరాని వెన్నెలలన్నీ
అందుకున్న నాయుడుబావ - చెందురుడై నిలిచెనుగాదా!
నాటిరాధ తియ్యనిబాధ - నేటికైన మాయని గాధ
మరుపురాని ఆ కథ వింటే - మనసే బృందావని కాదా...
రాధా.. రాధా... ...

పాట నెం. 6

రచన : ఆత్రేయ పాడినవారు : సుశీల

పాపా పాపా కనుపాపా - పుత్తడిపాపా నెలపాపా!
దేవదూతవు నీవమ్మా - దివ్యవాణిని తెచ్చావమ్మా —
తెలివిమీరిన మానవులం - నీ పలుకు తెలుసుకోలేమమ్మా -
మాయమ్మా —
తప్పటడుగులు యిప్పుడె ముద్దు - జీవితాన యివి రానీవద్దు
నడకనేర్పిన నాన్నా అమ్మా నీ, నడతచూసి మురియాలమ్మా -
కల్ల లెరుగని మల్లెనగవులు - కపటంలేని కనుల వెలుగులు
మనుజులకలసి మారనివ్వకు - నీ, వయసుపెరిగితే వాడనివ్వకు-

పాట నెం. 7

రచన : దాశరథి పాడినవారు : జానకి, ఘంటసాల

సిలకవే బంగారు మొలకవే - అలకమాని సెంతజేరి పలకవే!
ఎక్కడికి పోతివో యేమేమి సేస్తివో - ఎవ్వరిని సూస్తివో,
నిజం నిజం చెప్పుకో
లలనా, ఓ సెలియా, నా సకియా నన్ను నమ్మవే
ఒట్టేసి సెప్పుతా - నువ్వే నా రాణివే...
నందగోపా బాలా రారా - అందమంతా నీకేలేరా!
డెందమందలి కోరిక తీరా - సుందరాంగిని అందుకోరా
॥నందగోపాలా॥
జాలిలేని రతిరాజు - పగబూని వెంటబడినాడు
నా గుండెలోకి గురిచూసె - తన పూలబాణమే వేసె
ఇక వొంటిగా మనజాలరా - కరుణించరా - దరిజేరర
నను బ్రోవరార - అందాల వేణుగోపాల!
మగ : సుందర వదనా, చంచల నయనా
అరుణ కమలదళ పాణి

నీ కురులందున నీల మేఘములు
నిద్దురలేచెను అలివేణి
నీ అధరముపై తీయని వీణలు
నినదించినవే శుకవాణి
నీ హృదయంలో నివసించుటకై
నీడ నొసగవే నా రాణి
ఆడ : మనసే వికసించెనోయి – తనువే పులకించెనోయి
కోరిక తెలిసె కొంటె దొర – మనసే వికసించెనోయి...

పాట నెం. 8

రచన : ఆత్రేయ
పాడినవారు : సుశీల, ఘంటసాల

అతడు : నేను పుట్టిన మట్టి ఇదీ – నేలమీది స్వర్గమిది
పాలపొంగు నేల ఇదీ – భరతభూమి నాదీ–నాదీ–నాదీ
పుట్టినారు ఇక్కడే – గాంధీ నెహ్రూ వీరలు
జాతిముక్తి దాతలు – శాంతి కాంతి పావురాలు
ఆమె : హిమాలయంలో ఉమాపతి – ఢమ ఢమ ఢమరును
మ్రోగించాడు
ప్రళయ తాండవం చేశాడు – ఫాలనేత్రము తెరిచాడు
నేస్తాలైతే రమ్మన్నాడు – శత్రువులైతే సై అన్నాడు
అతడు : గంగా యమునా సంగమంతా –
సహనం శౌర్యం రక్తంలో
జతగా పారే జాతి యిదీ – సమతా మమతా నీతే మాదీ
ఆమె : పసిడి తల్లి మన భారతమాతను – పేదరాలుగా చూస్తారా
పరదేశాల్లో తలవంచే – పరిస్థితిని కలిగిస్తారా
బంగరు దాచే దొంగల్లారా – నగలను మోసే మగువల్లారా
ఒలిచివ్వండీ బంగారం – దేశభక్తి సింగారం
॥నేను పుట్టిన మట్టి ఇదీ॥

పాట నెం. 9

రచన : శ్రీ శ్రీ   పాడినవారు : ఎల్. ఆర్. ఈశ్వరి. బసవేశ్వరరావు

శ్రీ ఫోర్ టూ - జీరో - నీవే మా హీరో
పగలు పెద్దమనిషి - రాత్రి చెడ్డమనిషి
పగటినే రాత్రిగా మార్చివేస్తారు
మట్టిపూస్తారు - మాయచేస్తారు
ఏమి లోకమిది - ఎంత మోసమిది
మనిషికీ మంచికీ - విలువ పోయినదీ
పరువు పోయినదీ - బ్రతుకు మారినదీ —
అధికారం వీరికి శక్తి - అపకారం వీరికి వృత్తి
కొంచెం చెయ్ తడిసిందంటే —
కొట్టేస్తా రందరి నెత్తి —
సరుకంతా దాచేస్తారు - చీకట్లో అమ్మేస్తారు —
దేశాన్నే యిరుకునపెట్టి - సిరులన్నీ దోచేస్తారు —
లా లా లా - మసాలా - సా సా సా ఖులాసా
నాగరికం పెరిగి - సీమరుచులు తగి
తిరుగుతారు వీరు - ఒళ్ళు దాచుకోరా —
వంపు సొంపు - నీటు గోటు
చూడ రెండుకళ్ళు చాలునా ?
బా బా బా - మబాబా
టా టా టా - గలాటా ......

పాట నెం. 9 ఎ

వాతాపి గణపతిం భజే హం
వాతాపి గణపతిం భజే హం

పాట నెం. 10

పాడినవారు :

శుక్లాంబరధరం విష్ణుం
శశివర్ణం చతుర్భుజం
ప్రసన్నవదనం ధ్యాయే త్స
ర్వ విఘ్నోప శాంతయే !!

పాట నెం. 11

రచన : ఆత్రేయ

పాడినవారు : జానకి, సుశీల

రాసక్రీడ ఇక చాలు - నీకై
రాధ వేచె వెయ్యేళ్లు...
గోప కాంతలున్నారు...
ఆల మందలున్నాయి...
లోక మంత నీదేరా...
రాధ కెవరు లేరు - లేరు
గగనాన నీ రూపే కన్నా
చిరుగాలిలోన మురళి విన్నా
బ్రతుకంత నీవె అనుకున్నా
కనులార చూడ వేచియున్నా...


— శుభం —

★


శ్రీ రామకృష్ణా ప్రింటింగ్ వర్క్సు, విజయవాడ-8. (ఫోన్ 1062)

రాబోవు చిత్రం! త్వరలో విడుదల!

రవీంద్రా ఆర్టు ప్రొడక్షన్స్‌వారి "డాక్టర్ ఆనంద్"



రామారావు, కాంచన, అంజలి, పద్మనాభం, రమణారెడ్డి.



డైరెక్షన్ : వి. మధుసూదనరావు

మ్యూజిక్ : కె. వి. మహదేవన్ ప్రొడ్యూసర్ : డి. వి. రెడ్డి